క్లుప్తంగా

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న పాండురంగారెడ్డి, గ్రామస్తులు

త్రిపురారం : నిడమనూరు మండలంలోని గుంటిపల్లి జంగాలవారిగూడెం గ్రామంలో శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి నూతన విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డికి గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కన్నెకల్‌లో కంటి వైద్యశిబిరం



కంటి వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

వేములపల్లి (మాడ్గులపల్లి) : మాడ్గులపల్లి మండలంలోని కన్నెకల్‌లో గ్రామానికి చెందిన మారెపల్లి రంగారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి – డాక్టర్ మనోహరమ్మ దంపతుల సహకారంతో శంకర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వారం రోజులుగా గ్రామస్తులకు ఉచితంగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఆదివారం సుమారు 150మందికి క్యాట్రాక్ట్ ఆపరేషన్లను గ్రామంలోనే నిర్వహించారు. అదేవిధంగా వంద మందికి మెరుగైన కంటి చికిత్స నిమిత్తం చెన్నై ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామంలోని పేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, యాదగిరి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ తహసీల్దార్‌గా సైదులు



డీటీ సైదులును సన్మానిస్తున్న సిబ్బంది

వేములపల్లి (మాడ్గులపల్లి) : మాడ్గులపల్లి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కత్తుల సైదులు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తిప్పర్తి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సైదులు పదోన్నతిపై మాడ్గులపల్లి మండలానికి డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మహిళలు

డిండి : మండల కేంద్రానికి చెందిన మందుల అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ముదిరాజ్ మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.7500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గిరమోని సైదమ్మ, మేకల సాయమ్మ, రజిత, నర్సమ్మ పాల్గొన్నారు.

అధ్యాపకులకు వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

నల్లగొండ: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యాపకులకు నాలుగు సంవత్సరాలుగా జీతాలు రావడం లేదని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు తెలిపారు. ఆదివారం నల్లగొండలో లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లెక్చరర్లకు జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో అంబేడ్కర్ యూనివర్సిటీ కౌన్సిలర్ జగదీష్, శంకర్, సుధాకర్, పున్నం అంజయ్య, హరిత, కిశోర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా..

- 'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళిక
- ఉదయం, సాయంత్రం సమయాలలో స్టడీ అవర్స్



పెద్దవూర జెడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గతంలో కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూనే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు పూనుకున్నారు. సెకండరీ విద్యలో పదోతరగతే విద్యార్థులకు కీలకం. తొమ్మిదో తరగతి వరకు పబ్లిక్ పరీక్షలు లేకపోవడంతో పాఠశాలల గ్రేడింగ్‌కు మార్చిలో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలే నిదర్శనం. రోజులో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విధులకు హాజరవుతూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అంతేగాక పాఠ్యాంశం సులువుగా అర్థమయ్యే రీతిలో బోధనలో మార్పులు తీసుకురావడం, మెరుగైన ఫలితాలకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

ప్రత్యేక తరగతులు ఇలా..

ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం గంట పాటు అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ఇవ్వడం, వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడంతో పాటు స్నాక్స్ కూడా అందిస్తున్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక చొరవ తీసుకుంటారు. రోజుకు ఒక సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయుడు పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

మండలంలో 350మందికి పైగా 'పది' విద్యార్థులు..

మండలంలో 9జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, తెలంగాణ గిరిజన బాలుర రెసిడెన్సియల్ పాఠశాలలు కలిపి మొత్తం 12ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో మొత్తం 350మందికి పైగా విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి సిలబస్‌ను డిసెంబర్ చివరినాటికి వందశాతం పూర్తి చేసి జనవరి 2025నుంచి రివిజన్ తరగతులు నిర్వహించడానికి పక్కా ప్రణాళికలు రూపొందించారు.

దగ్గరుండి సందేహాలు తీర్చుతున్నారు



సబ్జెక్టులలో వచ్చే సందేహాలు, అనుమానాలను ఉపాధ్యాయులు దగ్గర ఉండి తీర్చుతున్నారు. పాఠశాల సమయంలో కంటే స్టడీ అవర్స్‌లో బాగా చదువుతున్నాం. ఇలా చదవడంతో పరీక్షలంటే భయం పోయింది. మంచి గ్రేడ్ సాధించగలననే నమ్మకం ఏర్పడింది.

– పి.లిఖిత, పదోతరగతి, జెడ్పీహెచ్‌ఎస్ పెద్దవూర

సాధనతోనే ఉత్తమ ఫలితం



నిరంతర సాధనతోనే గణితంలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు. మొదట గణితం అంటే తనలో ఉన్న భయాన్ని పోగొట్టడానికి ప్రయత్నిస్తున్నాం. పదోతరగతిలో గణితంలో మొదటి పేపర్‌లో సమితులు, ప్రమేయాలు, శ్రేఢులతో పాటు బహుపదులలో గ్రాఫ్, రెండో పేపర్‌లో మాత్రికలు, సాంఖ్యాకశాస్త్రం, వైశ్లేశిక రేఖాగణితంతో పాటు నిర్మాణాలపై విషయాన్ని క్షుణ్ణంగా విశ్లేషించడమే కాకుండా వాటిపై పరీక్షలు పెట్టి భయాన్ని పోగొడుతున్నాము.

– మామిడి శంకర్, గణితం ఉపాధ్యాయుడు

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. డీఈఓ ఆదేశాలతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేకమైన ప్రణాళిక ఏర్పాటు చేసి విద్యార్థుల సందేహాలను తీర్చుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడమే ధ్యేయం. వందశాతం ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉంది.

– తరి రాములు, హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, పెద్దవూర

రంగశాయిరెడ్డికి ఘన నివాళులు



రంగశాయిరెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న కుందూరు జానారెడ్డి

త్రిపురారం : నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రంగాశాయిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం తుమ్మడం గ్రామంలో రంగాశాయిరెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జా నారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పా ల్గొని రంగశాయిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వే సి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధనలో భాగస్వామ్యం అవసరం



జూలకంటి రంగారెడ్డి, తుమ్మల వీరారెడ్డి సమక్షంలో సీఐటీయూలో చేరిన నాట్కో కార్మికులు

నాగార్జునసాగర్ : తమ హక్కుల సాధనలో, హక్కుల కోసం పోరాటంలో సీఐటీయూ కార్మికులందరూ భాగస్వామ్యం అవసరమని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాట్కో ఫార్మా కంపెనీ కార్మికులు, నందికొండ మున్సిపాలిటీ కార్మికులు జిల్లా నాయకుడు బషీర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా నాట్కో, నందికొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. నాట్కో, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రపంచం అంతా ఎర్రజెండా వైపు చూస్తుందని, దేశంలో రాష్ట్రంలో కార్మిక రాజ్యం రావాలన్నారు. కార్మికుల పక్షాన పోరాడే సత్తా సీఐటీయూకే ఉందన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కున్‌రెడ్డి నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, నాయకులు బషీర్, అవుతా సైదయ్య, మల్లయ్య, చంద్రయ్య, గోవింద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుకు గ్రామాల ఎంపిక విడ్డూరం

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడు : ప్రభుత్వ పథకాల అమలుకు నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం అని, అది కూడా కాంగ్రెస్ సర్పంచ్ గ్రామాన్ని ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కువ మంది రైతులు ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయకుండా తక్కువ మంది ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసి ఎకరాకు రూ.12వేలని ఉసరవెల్లిగా మాటమార్చిన రేవంత్‌రెడ్డి రైతులకు చేసిన మోసానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(ఐజేయూ) యూనియన్ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమాల ఖిల్ల నల్లగొండ జిల్లాలో యూనియన్‌కు తిరిగి పూర్వ వైభవం రానుందన్నారు. ప్రతిఒక్కరూ యూనియన్ బలోపేతానికి ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం కానుందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్క జర్నలిస్టు తప్పనిసరిగా హెల్త్ ఇన్సురెన్స్ తీసుకోవాలన్నారు. త్వరలో నాగార్జునసాగర్ లేదా నల్లగొండలో జర్నలిస్టులకు రెండు, మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు.

యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక..

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (ఐజేయూ) నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్య(ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షుడిగా రాంరెడ్డి(సాక్షి), ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎం. యాదగిరి, ఉపాధ్యక్షుడిగా బయ్యన్నను నియమిస్తున్న కృష్ణారెడ్డి తెలిపారు. సమావేశంలో జర్నలిస్టులు సత్యనారాయణ, గిరిధర్, రంగా శ్రీనివాస్, గుడుగుంట్ల సుంధర్, రుద్రోజు కిశోర్, రాచకొండ రమేష్, శేఖర్, శ్రీనివాస్, బాలాజీ రావు, బండా వేణుగోపాల్‌రెడ్డి, పార్థు, శ్రీనివాస్, లింగయ్య తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



కిషన్‌కు విత్తనాలు అందజేస్తున్న సందీప్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని పర్యావరణ ప్రేమికుడు అవిరేండ్ల సందీప్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కాలువపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ కిషన్‌నాయక్ ఏర్పాటు చేసుకున్న నర్సరీకి కావాల్సిన విత్తనాలను గాంధీనగర్ యువకుల ఆధ్వర్యంలో సేకరించిన చింత, పొగడ, ఉసిరి, సీతాఫలం తదితర విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గాంధీనగర్‌కు చెందిన కొంత మంది యువకులు ఒక టీంగా ఏర్పడి వివిధ రకాల విత్తనాలను 3లక్షల వరకు సేకరించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తన ఇంటి సమీపంలో ఖాళీ స్థలాలు ఉంటే ఒక మొక్కను నాటాలని, వచ్చే వేసవిలో స్లాబ్ ఇండ్లు ఉన్న వారు మిద్దెలపై తోటలు, మొక్కలు పెంచాలన్నారు. కాలువపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ కిషన్‌నాయక్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో రెండు చేతుల కోల్పోయినా నర్సరీని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రషీద్, కనక, శ్రీను, కందికంటి రాజశేఖర్, దైద పవన్, ఉబ్బపల్లి పవన్, కె.శ్రీను, ఇస్లావత్ శాంతి తదితరులున్నారు.

ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి



అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎస్ఐ రాంబాబు

మిర్యాలగూడ టౌన్ : ఐక్యంగా ఉండి మెకానిక్‌లందరూ తమ హక్కులను సాధించుకోవాలని టూటౌన్ ఎస్ఐ రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన పట్టణ టూ వీల్లర్స్ మెకానికల్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనియన్ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించుకోవాలన్నారు. అనంతరం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా పందిరి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా జానకిరామ్, కోశాధికారిగా గోగు శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా వెంకన్న, ఉపాధ్యక్షులుగా సతీష్‌రెడ్డి, ప్రశాంత్, కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా కిషన్, కార్యదర్శులుగా ఎస్‌కె జానీ, రవి, ఎస్‌కె బషీర్, నాగయ్య, సుధాకర్, నాగార్జున, సభ్యులుగా నాగాచారి, జనార్దన్, పాండు, నరహరి, మనోజ్, కళ్యాణ్, మహేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పవర్ జోన్ బ్యాటరీ డిస్ట్రీబ్యూటర్ రామకృష్ణ మెకానిక్‌లకు గుర్తింపు కార్డులు అందజేయడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సుమారు 200మంది కార్మికులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో కార్మిక, కర్షకులకు అన్యాయం



హాలియా : సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



మిర్యాలగూడలో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు



పెద్దఅడిశర్లపల్లి : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

హాలియా : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్పొరేట్ సంస్థలకు అధిక నిధులు కేటాయించి కార్మిక, కర్షకవర్గాలకు రెండు శాతం నిధులు కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షకులకు నిల్‌గా కార్పొరేట్ సంస్థలకు ఫుల్‌గా కేటాయించి పేద బడుగు, బలహీన వర్గాల పొట్టలు కొట్టి బడా బాబులకు కొమ్ముకాస్తూ ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ రంగంపై సుమారు 50శాతం మంది ఆధారపడి జీవిస్తుంటే కేవలం 2శాతం నిధులు మాత్రమే కేటాయించారని, కార్పొరేట్ సంస్థలకు మాత్రం రూ.13లక్షల కోట్ల రాయితీలు కల్పించారని ఆవేదన వ్యక్త చేశారు. విద్య వైద్యానికి నామమాత్రంగా కేటాయించారని, ధరల పెరుగుదలపై నియంత్రణ నిరుద్యోగం తదితర అంశాలపై కేటాయింపులే లేవని, తద్వారా పేదలపై అధిక భారం పడే విధంగా ఉందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు కున్‌రెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, మండల కమిటీ సభ్యులు పొదిల వెంకన్న, రేబెల్లి వెంకటేశ్వర్లు, కారంపూడి ధనమ్మ, రమేష్ ఉన్నారు.

పేదలను ముంచేసిన కేంద్ర బడ్జెట్

పెద్దఅడిశర్లపల్లి : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను ముంచేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బడ్జెట్‌బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందన్నారు. సామాన్య ప్రజానికానికి నేరుగా లబ్ధి చేకూరే విధంగా బడ్జెట్ లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు పెరికే విజయ్‌కుమార్, రాజశేఖర్, దేవయ్య, సత్యనారాయణ, రవి, బుచ్చయ్య తదితరులున్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం సరైందికాదన్నారు. రాష్ట్రం నుంచి 8మంది ఎంపీలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేశారన్నారు. కంటితుడుపు చర్యగా ఉద్యోగులకు ఆదాయపు పన్నులో కొంత వెసులుబాటు ఇచ్చి కార్పొరేట్లకు రాయితీలు, సబ్సిడీలు కల్పించారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రైల్వే విషయంలో అన్యాయం చేశారన్నారు. బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్కడి రాష్ట్రానికి మాత్రమే వరాలు ఇవ్వడం మోదీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ మంత్రులు రాష్ట్రానికి నిధులు తెచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్‌చంద్ర, రవినాయక్, రెమడాల పరుశురాములు, వినోద్‌నాయక్, కోటిరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, రాంరెడ్డి, కరీమున్నీసా బేగం, బంటు రామారావు, మట్టారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హాలియా : పట్టణంలోని నలంద విద్యాలయంలో 2001–2002విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం సాగర్‌లోని బుద్ధవిహార్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను తులచుకొని సంతోషంగా గడిపారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న వారు ఒక్కరికొక్కరూ ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జలంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, ఎడవెల్లి రాంబాబు, మహమ్మద్ ముబీన్, ప్రదీప్, సౌమ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే గుర్తింపు



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మాధవిలతారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని సత్యసాయి సేవా సంస్థ రాష్ట్ర సమన్వయ కర్త మాధవిలతారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో గల సత్యసాయి మందిరంలో 45రోజుల పాటు ఉచితంగా నిర్వహించిన కుట్టుమిషన్ శిక్షణలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఉచితంగా టైలరింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. అదే విధంగా సంస్థ ద్వారా బ్యూటీషియన్ కోర్సులు కూడా ప్రారంభించనున్నట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో సేవా సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, చిల్లంచర్ల ఆదినారాయణ, శ్రీధర్, వేణుబాబు, పి.రేవతి, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత బానిస కావొద్దు



యువతతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కట్టా మల్లేష్‌గౌడ్

వేములపల్లి : యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత పక్కదారి పట్టకుండా, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా లక్ష్యాన్ని ఏర్పర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. శెట్టిపాలెం గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు యువత కృషి చేయాలన్నారు. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, కట్టా వెంకటయ్య, వేణు, శ్రీధర్, చంటి, నిర్మల, వెంకన్న, విక్రమ్, రాంబాబు, సైదిరెడ్డి, రుషి, ముత్తయ్య, సాయి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావును కలిసిన ముత్యాలు



హరీష్‌రావుతో ముత్యాలు

డిండి : మండల పరిధిలోని వావిల్‌కోల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓడ్డెరగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఓర్సు ముత్యాలు ఆదివారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు.